ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 07.02.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. గోదావరి జలాలు తెచ్చి తాండూరు , పరిగి, వికారాబాద్ ప్రాంతాలను సస్యశ్యామలం చేసే బాధ్యత తమదని 'ప్రజా పాలన- ప్రగతి బాట " బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
2. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో ఆ పార్టీ నాయకులు చెప్పాల ని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు డిమాండ్ చేశారు.
3. రానున్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధిస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.
4. బీజేపీ, ఎంఐఎం, మాజీ మంత్రి హరీష్ రావులపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ఫిర్యాదు చేసింది.

రేవంత్ రెడ్డి

వికారాబాద్ జిల్లా పరిగిలో " ప్రజా పాలన- ప్రగతి బాట " బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. రాష్ట్రంలో పదేళ్లు కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లు నరేంద్ర మోదీ అధికారంలో ఉన్నా తెలంగాణకు ఏ విధమైన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. గోదావరి జలాలు తెచ్చి తాండూరు , పరిగి, వికారాబాద్ ప్రాంతాలను సస్యశ్యామలం చేసే బాధ్యత తమదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

BITE: రేవంత్ రెడ్డి

మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజక వర్గాలకు కృష్ణా జలాలు తరలించి లక్ష 50 వేల ఎకరాలకు నీరు అందిస్తా మని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ రోడ్డును పూర్తి చేయలేదని.. దాని వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

BITE : రేవంత్ రెడ్డి

కోర్టు కేసులను పరిష్కరించి ఈ రోడ్డు పనులను వేగవంతం చేసినట్లు చెప్పారు. తాండూర్ రోడ్డును కూడా పూర్తి చేసే బాధ్యత తమదేనని.. త్వరలో రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు రాబోతున్నాయని పేర్కొన్నారు.

PM MODI AND TRADE AGREEMENT:

భారత్ - అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఇరు దేశాల మధ్య పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా  ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధి కోసం కృషి చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఒప్పందం వల్ల 'మేక్ ఇన్ ఇండియా ' కార్యక్రమం మరింత బలోపేతం అవుతుందని  నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమ వేదికగా తెలియచేశారు.

NSD

కేటీఆర్

కామారెడ్డి జిల్లా   బాన్సువాడలో నిర్విహించిన  ఎన్నికల ప్రచారంలో    బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారకరామారావు కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలోని మైనారిటీలు, మత రాజకీయాలను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ రేవంత్ రెడ్డి  అసలు రూపం  గురించి తెలుసుకోవాలన్నారు. ఈ  రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉండి  రాష్ట్రంలో ఎటువంటి  అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారో   కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాల      ని డిమాండ్ చేశారు. మరో మూడెళ్లలో తమ ప్రభుత్వం వస్తుందని అప్పుడు కచ్చితంగా పట్టణాలను మరింత అభివృద్ధి చేస్తామని తారకరామారావు హామీ ఇచ్చారు.

MSV

BANDI SANJAY

రానున్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధిస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన కరీంనగర్ లోని రాజస్థాన్ చౌరస్తా, లయోల కాలేజీ, రాజారం కాలనీల్లో నిర్వహించిన సమావేశాల్లో పాల్గొన్నారు. బీజేపీ పార్టీకి మద్దతుగా ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కచ్చితంగా ఓడిపోతాయని అన్నారు. కరీంనగర్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై నమ్మకాన్ని కోల్పోయారని అన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు 20 సీట్లు కూడా సాధించలేవని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిని ఓటర్లు ఇంకా గుర్తుంచుకున్నారని  వారి పాలన కాలంలో  భూ అక్రమణాలకు పాల్పడిన 9 మంది కార్పొరేటర్ల అరెస్టును మంత్రి గుర్తుచేశారు.

MSV

DHARMAPURI

స్మార్ట్ సిటీల ఎంపిక బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదే అని అటువంటప్పుడు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన విధులను ఎందుకు విస్మరిస్తున్నారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రశ్నించారు. ఈరోజు నిజామాబాద్ లో మాట్లాడుతూ ఆయన.. కేంద్రప్రభుత్వం అవసరమైన నిధులు అందజేస్తుండగా.. డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు వంటి స్థానిక  మౌలిక సదుపాయాలు నిర్వహణ బాధ్యత రాష్ట్రాలదే అని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలమయ్యారని

విమర్శించారు.  ప్రజా సేవల్లో ఎటువంటి అభివృద్ధి చూపకుండానే రాష్ట్ర ప్రభుత్వం వనరులను ఖర్చు చేస్తోందని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు.

MSV

CONGRESS COMPLIANT:

తెలంగాణలో ఎన్నికల ప్రచారం జోరుగా జరుగుతున్న సమయంలో బీజేపీ, ఎంఐఎం, మాజీ మంత్రి హరీష్ రావులపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ఫిర్యాదు చేసింది. టీపీసీసీ ఎన్నికల సమన్వయ కమిటీ ఛైర్మన్ పి. రాజేష్ కుమార్ ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని కలిసి అధికారిక మార్గదర్శకాల ఉల్లంఘనపై లేఖ సమర్పించారు. రాజకీయ ప్రచారాల కోసం విద్యా సంస్థలను ఉపయోగించకూడదనే నిబంధన ఉన్నప్పటికీ మహబూబ్ నగర్ లోని  MVBS డిగ్రీ కళాశాల మైదానం, బోధన్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బహిరంగ సభలు నిర్వహించారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ఈ సమావేశాలకు అనుమతిని ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.

MSV

TTD CHAIRMAIN BR NAIDU

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో త్వరలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు విడుదల చేశారు. ఈ ఆలయ   6వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల    17వ తేదీ నుండి   25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.    భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొని

స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన ఆహ్వానించారు. ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు టీటీడీ తరపున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

MSV

FORENCIC LAB

నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో ఈ ఉదయం 10 గంటల ప్రాంతంలో సంభవించిన అగ్నిప్రమాదం అదుపులోకి వచ్చిందని ఖైరతాబాద్ డిసిపి శిల్పవల్లి ధృవీకరించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. నేర విచారణకు సంబంధించిన కీలక సాక్ష్యాధారాలకు కేంద్రంగా ఉన్న ఈ భవనంలో జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు.  మంటలు వల్ల మొదటి అంతస్తులోని  'సీజ్డ్ ప్రాపర్టీ' లోని కీలకమైన హార్డ్ డిస్క్  లు పత్రాలు కాలిపోయాయని, సున్నితమైన ప్లాస్టిక్ పదార్థాలు పూర్తిగా దగ్ధమవగా, రెండో అంతస్తులోని కెమికల్ లాబొరేటరీకి ఎటువంటి నష్టం జరగలేదనీ ఫైర్  dfo శ్రీరామ్ దాస్ తెలిపారు.  కెమికల్ స్టోరేజీ ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా ఉండేందుకు ఐదు అగ్నిమాపక యంత్రాల ద్వారా  పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

MSV

మహారాష్ట్ర సీఎం

2014లో  మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్  , కాంగ్రెస్ పార్టీలు  అప్పుల పాలు  చేశాయని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్

ఆరోపించారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లోని SPM మైదానంలో నిర్వహించిన ప్రచార సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ మాట్లాడుతూ ... తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్.. అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని అన్నారు.

అంతకుముందు రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ .. కేంద్రం నిధులతో మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతున్నాయని మరింత అభివృద్ధి చెందాలంటే జిల్లాలోని రెండు మున్సిపాలిటీలలో కూడా బిజెపి గెలవాలన్నారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 600 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు.

BITE: రామచందర్ రావు

ఆసిఫాబాద్ జిల్లా పిటిసి

తుమ్మల

త్వరలోనే నర్మేట ఆయిల్ పామ్ ప్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈరోజు సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మేటలోని ఆయిల్

పామ్ ఫ్యాక్టరీని  మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవ రెడ్డిలు సందర్శించి , ఆయిల్ పామ్ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

సిద్దిపేట, పీటీసీ

మంత్రి దామోదర

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే మహిళలకు వడ్డీలేని రుణాలు , విద్య, వైద్య రంగాల అభివృద్ధి జరుగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ అన్నారు. అందోల్ - జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి మంత్రి దామోదర రాజనర్సింహ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

SANGAREDDY, PTC

**<u>UNION MINISTER MURUGAN:</u>** Union Minister of State for Information and Broadcasting and Parliamentary Affairs Dr. L. Murugan has said that the Union Budget 2026-27 focuses on increasing the country's GDP, enhancing quality production, strengthening infrastructure, uplifting the poor and marginalised, empowering youth, and promoting women-led development.  Addressing a press

conference in Puducherry, he said that the Budget places youth at its core and aims to harness their contribution in taking the nation to the next level of growth. Highlighting the benefits of the Budget, the Minister said the Bio-Pharma Shakti scheme with an allocation of 10,000 crore rupees, will benefit Puducherry, which is known for large-scale production of generic medicines. NSD 10

**DROUPADI MURMU:** President Droupadi Murmu, today inaugurated the Bastar Pandum festival at Jagdalpur, the divisional headquarters of Bastar in Chhattisgarh. Addressing the programme, the President said that the people of Bastar live life like a celebration. She said that through the Bastar Pandum festival, the country and the world get a glimpse of the rich tribal culture of the Bastar region. The President said that the Bastar region has remained affected by the problem of Maoism for the past four decades. She noted that tribal communities, youth and SC sections of society have suffered the most due to this. She said that decisive action taken by the Central Government against Maoist violence is putting an end to the atmosphere of fear, insecurity and mistrust that had prevailed in the region for years. NSD 10

**GOYAL-INDIA US PC**: Commerce and Industry Minister Piyush Goyal today said 50 percent reciprocal tariff has now been reduced to 18 percent under the India-US interim trade agreement for the Indian Exports. Briefing media on India-US Joint Statement in New Delhi this afternoon, Mr Goyal said that India has less tariff than its neighboring countries including, China, Pakistan, Bangladesh and Vietnam. Mr Goyal highlighted that the deal protects the Agriculture and Dairy Sector of the country and agricultural products such as Spices, Tea, Coffee, Cashew nuts, Chest Nuts, Avocado, Banana, Mango, Kiwi and Papaya will attract zero duty in the United States. The Minister added that the trade agreement has been welcomed across all sectors of the country. //**BYTE-PIYUSH GOYAL//** NSD 10

**DHARMAPURI :** The responsible for nominating smart cities lies entirely with the State Government then why the Chief Minister Revanth Reddy was deflecting is duties questioned Nizamabad MP Dharmapuri Aravind speaking in Nizamabad today MP Aravind reverted CM Revanth Reddy's yesterday criticize of the Union Government. The MP remarked that the while the centre provides necessary funding the actual maintenance the local infrastructure such as Drainage system, street lights the States of obligation. He accused the State Government administration of mishandling central funds and criticized the Chief Minister for failing to ensure timely salary payments to sanitation workers despite overseeing the municipal department further more Aravind advised Revanth Reddy to avoid rhetoric aligned with the PCC leadership and focus on governance alleging that the State Government had been consuming resources without delivering tangible improvements to public services. MSV 12

**BANDI SANJAY:** Union Minister of State for home affairs Bandi Sanjay Kumar expressed strong confidence that the BJP would secure victory in the Karimnagar Municipal Corporation elections during this campaign Karimnagar city or town he participated street corner meetings in Rajasthan Chowrsta, Loyala College and Rajaram Colony. He also had taken out rally to support for the party Bandi Sanjay predicted or decimal performance for the Congress and BRS. He suggested the BRS lost it influence in the city and might be restricted to just foresees. He further claimed that despite alleged backdoor aligns between Congress and AIMIM, they would struggled the surpass the 20 seat mark remaining voters past misgovernance he highlighted the arrest of 9 corporators involved in land encroachments during the BRS region. He emphasized that the political tied in Karimnagar has shifted decisively in favour of the saffron party. MSV 12

**TTD CHAIRMAN BR NAIDU:** TTD CHAIRMAN BR NAIDU release the brochure for upcoming brahmostavams at the Sri Vekateshwara Swamy temple in Jubilee Hills, Hyderabad. He announced that the temples 6$^{th}$ annual brahmostavams are scheduled to take place from 17$^{th}$ to the 25$^{th}$ of this month he extended an invitation all devotees across the city in the festivity is and seek the lord blessings. He

assured the TTD good provide all necessary support and cooperation to the temple for the successful conduct of event. MSV 7



**CONGRESS COMPLAINT :** As the municipal election campaign in Telangana intensifies the Congress party as lodged a former complaint with the State commission election against the BJP, AIMIM and former minister Harish Rao, P.Rajesh Kumar Chairman of the TPCC election commission coordination committee submitted a letter to SEC Rani Kumudini alleging violation of official guidelines. The complaint highlights that public meetings were held at MVBS Degree college grounds in Mahabubnagar and Government Junior college ground in Bhodan despite SEC rules prohibiting the use of educational institutions for political campaign the party as demanded strict actions against those who are responsible and responding authorizing these gatherings in violations of the established code of conduct . MSV

**PM MODI AND TRADE AGREEMENT:** PM Modi says framework for interim trade agreement between India and US reflects growing depth trust and dynamism. Modi as termed the framework agreement between India and US as great news and thanked US President Donald Trump for his personal commitment to robust ties between the countries in a social media post Modi said the agreement strengthens make in india by opening new opportunities for India’s hardworking farmers , entrepreneur’s MSME’s, Startups Innovator and many more. He also state it will generate large scale employment for women and youngsters. NSD 8

**MAHARASHTRA CM DEVENDRA FADNAVIS :** Maharashtra CM Devendra Fadnavis criticized the Congress and BRS parties for depleting Telangana Resources during the municipal election campaign held at the SPM grounds in Kagaznagar, Asifabad District speaking alongside BJP president Ramachander Rao and Sirpur MLA Palwai Harish Babu, Fadnavis claimed that the state formed with the surplus budget in 2014 has been pushed into significant debt. He expressed confidence that the BJP would sweep the upcoming election in Telangana like it did in Maharashtra recently. **//Ramachander Rao Byte//** Fadnavis highlighted that the nation is

progressing rapidly under the Modi leadership by 2047 India would be developed country. State BJP Ramachander Rao emphasized that central funds are driving the local development noting the 600 crores investment allotted to Kagaznagar. MLA Harish Babu further said Central Government is aggrading new railway stations in the country khagajnagar also getting a prominence in railway developments. PTC **// Fadnavis Byte//** 14



**ROADSHOW:** As part of the Toopran municipal election campaign, former minister and Deputy Floor Leader Harish Rao led a massive roadshow from Allapur Chowrasta to the Toopran bus stand. Addressing a corner meeting, he highlighted the town's transformation under the BRS regime while criticizing the current Congress administration. Rao noted that Toopran previously suffered from severe water shortages, with supply reaching households only once every three days. He credited KCR for resolving these hardships by providing tap connections to every home. Furthermore, he emphasized that the BRS government upgraded Toopran to a municipality, established the RDO office, and developed four-lane highways. He remarked that the town's improved infrastructure and water facilities have significantly elevated its reputation and living standards compared to the past. desk11

**FORENSIC SCIENCE LABORATORY:** Khairatabad DCP Shilpavalli confirmed that the fire at the Nampally Forensic Science Laboratory, reported around 10:00 AM, has been brought under control. While the blaze is suspected to have been caused by a short circuit, authorities are still assessing the specific extent of the damage to the facility, which serves as a central hub for criminal investigation evidence. Fire DFO Sriram Das noted that the fire primarily affected the first-floor seized property section, destroying critical hard disks and documents. While sensitive plastic materials on the first floor were completely incinerated, the chemical laboratory located on the second floor remained unaffected. Five fire engines were deployed to secure the premises and prevent further spread to the chemical storage areas. DESK 10

**PM MODI:** Prime Minister Narendra Modi and his Malaysian counterpart Anwar Ibrahim are participating in a community programme, Salemat Datang Modi ji, in Kuala Lumpur. Mr Modi reached Malaysia earlier today on a two day visit to the nation. He will hold talks with the Malaysian Prime Minister tomorrow after which several MoUs are likely to be signed. In Salemat Datang Modi ji event, around 15,000

diaspora population has gathered to listen to PM Modi. Highlighting the role of the Indian community in Malaysia, Prime Minister Modi before leaving for Malaysia had also highlighted that the diaspora serves as a living bridge between the two nations and a strong pillar of their historic friendship. This is the third official visit of Prime Minister Modi to Malaysia and first since the two sides elevated their ties to Comprehesive Strategic Partnership in 2024. The delegation level talks and one to one bilateral meetings will be held tomorrow where the two sides are also expected to sign a number of memoranda of understanding. NSD 13



## HEADLINES

-

1. Union Minister Bandi Sanjay Kumar expresses confidence in BJP winning Karimnagar Municipal Corporation elections.

2. Congress Files Complaint Against BJP, AIMIM, and Harish Rao with SEC

3. PM Modi arrives Malaysia, Attends ‘Salamat Datang Modi Ji’ Event in Kuala Lumpur

4. India-US Trade Deal Cuts Tariff on Indian Exports to 18%: Piyush Goyal

## ORDER

BANDI SANJAY – DHARMAPURI – CONGRESS COMPLAINT – ROADSHOW – TTD CHARMAN BR NAIDU – FORENSIC – DEVENRA FADNAVIS

## BREAK

-

PM MODI MALAYSIA- PM –MODI TRADE AGREEMENT – PIYUSH GOYAL – UNION MINISTER MURUGAN – DROPAUDI MURMU